12



## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం । 14 అక్టోబర్ 2025 । ■ 12 పేజీలు


# మత్తుతో జీవితాలు చిత్తు



పోలీస్ శాఖకు సవాల్‌గా మారిన గంజాయి అక్రమ రవాణా, సాగు, విక్రయం

నిర్మల్ జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల వాడకం అతివేగంగా విస్తరిస్తోంది. గంజాయి సరఫరా, కల్తీకల్లు, మత్తు పదార్థాలు రహస్య ప్రదేశాల్లో విక్రయిస్తూ వ్యసన పరులకు అడ్డాగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. గంజాయికి బానిసలుగా మారి మానసికంగా కుంగిపోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. కొంత కాలం నుంచి జిల్లా అంతటా విచ్చలవిడిగా గంజాయి విక్రయాలతో పాటు ఆ గంజాయికి బానిసలుగా మారుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా యువకులు గంజాయికి బానిసలుగా మారి వ్యసనపరులుగా మారుతున్నారు. పోలీసులు గాంజా గస్తీ పేరిట విస్తృత తనిఖీలతో పాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ దీనిని నివారించడం మాత్రం పూర్తిస్థాయిలో సాధ్యం కావడం లేదు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నడుస్తున్న డీ అడిక్షన్ సెంటర్‌కు చికిత్స భారీగా వస్తుండడం ఇక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

- నిర్మల్ జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి సాగు, వాడకం..
- సిగరెట్ల రూపంలో విక్రయాలు
- భవిష్యత్‌ను అంధకారం చేసుకుంటున్న యువత..
- బస్తీల్లో చెలరేగిపోతున్న గంజాయి మూకలు..
- రోడ్లపై వెళ్లే వారిపై దాడులకు పాల్పడుతున్న వైనం
- పోసులు నియంత్రించినా ఆగని గంజాయి సరఫరా
- జిల్లా ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు
- తల్లిదండ్రుల సహకారం అవసరమంటున్న వైద్యులు..

11

12



## దొంగచింతలో కొమురం భీం, సూరు వర్ధంతి వేడుకలు

జల్.. జంగల్.. జమీన్ నినాదంతో ఉద్యమాలు చేసిన కొ మురం భీం, సూరు పోరాటాలు ఆదర్శనీయమని ఖానా పూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండలంలోని దొంగచింత గ్రామంలో కొమురం భీం, సూరు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని భీం, సూరు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భీం, సూరుల అడుగుజాడల్లో నేటి యువత నడవాలని సూచించారు.

## మళ్లీ పెద్దపులి కదలికలు

- మహారాష్ట్ర నుంచి జిల్లాలోకి..
- అప్రమత్తం చేసిన అధికారులు

వారం రోజుల క్రితం తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు ప్రాణహిత నది పరివాహక ప్రాంతంలో పులి కదలికలు ఉన్నాయని అటవీ అధికారులు గుర్తించారు. ఏ క్షణానైనా జిల్లాలోకి ప్రవేశించే అవకాశం ఉందని అటవీ అధికారులు ముందుగానే గుర్తించి అటవీ ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.




12




## కాంగ్రెస్ పథకాలను కాపీ కొడుతున్న బీజేపీ

- డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకుత పరిశీలకులు..
- ఏఐసీసీ పరిశీలకుడు అజయ్
- నిర్మల్‌లో అజయ్ సింగ్‌తో పార్టీ సీనియర్ నాయకుల సమావేశం
- నేడు ఆదిలాబాద్‌కు అజయ్ సింగ్

కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీ పథకాలను బీజేపీ కాపీ కొడుతోందని ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుతో కలిసి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసేందుకు 'సంఘటన్ సుజన్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు.



## సోయా కొనుగోళ్లు ఎప్పుడు..?

- చేలలోనే దర్శనమిస్తున్న పంట కుప్పలు
- కొనుగోళ్లు ప్రారంభంకాకపోవడంతో దిగాలు
- ప్రైవేటు వ్యాపారులకు అమ్మి నష్టపోతున్న వైనం

## ఆదిలాబాద్‌లో బంగారం రికార్డు ధర

- 10గ్రా॥లకు రికార్డు స్థాయిలో రూ.1,30,500
- వెండి 10 గ్రాములకు రూ.1,850 ధర..
- ధరలు ప్రకటించిన వరక్త సంఘం ప్రతినిధులు





# ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మంచిర్యాల, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** వివిధ సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు చేస్తున్న దరఖాస్తులపై సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం గద్దరాగడి గ్రామానికి చెందిన కట్కూరి దేవేందర్ రెడ్డి తాము గతంలో 6 మంది కలిసి భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, రెవెన్యూ శాఖ జారీ చేసిన పట్టాలో విస్తీర్ణం వివరాలు తప్పుగా నమోదు చేయడం జరిగిందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన మారుపెల్లి పోచమ్మ తన భర్త మరణించినందున వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. భీమారం మండలం పోతనపల్లి, ఆర్ ఆర్ కాలనీవాసులు తమ భూములు గొల్లవాగు ప్రాజెక్టులో ముంపుకు గురయ్యాయని, ఈ క్రమంలో తమ గ్రామానికి కేటాయించిన ప్రయోజనాల వివరాలు అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం 11వ వార్డుకు చెందిన కల్వల ప్రేమలత ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేర్లు వచ్చినప్పటికీ, కొందరు కక్షపూరితంగా ఇండ్ల పట్టా రాకుండా అడ్డుకుంటున్నారని, తనకు ఇందిరమ్మ ఇండ్ల పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన మంద అనిత మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలోని వెంకటేశ్వర, తిరుమల టౌన్ షిప్ కాలనీవాసులు తమ కాలనీలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన సోదర అంకమ్మ తనకు తనకు అంగన్వాడి కేంద్రంలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం రాజారాం గ్రామానికి చెందిన సూదు బాపు తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేస్తారు. ప్రజావాణి కార్యక్రమంలో 43 దరఖాస్తులు అందాయని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు

### ప్రతి ఒక్కరు సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సి.పి.ఆర్. అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్యాధికారులతో కలిసి పాల్గొన్నారు. సి పి ఆర్ ప్రాముఖ్యత, సి పి ఆర్ చేయడం పై వైద్యాధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో గుండె ఆగిన వ్యక్తికి వెంటనే చేయవలసిన ప్రాణ రక్షణ చర్య అని తెలిపారు. సి పి ఆర్ రక్తప్రసరణ పునరుద్ధరించడం జరుగుతుందని, మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సి పి ఆర్ చేయడం తెలుసుకోవాలని, సమయంలో బాధితులను కాపాడవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నీట్ పరీక్షలో 432 మార్కులు సాధించి నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం. బి. బి. ఎస్. సీటు సాధించిన మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని సఫురా ఫాతిమాను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మీ రెడ్డి రాజేశ్వరి, ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త డా. రాజేందర్ లతో కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రానికి చెందిన సఫురా ఫాతిమా మంచిర్యాల పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్య అభ్యసించి అత్యున్నత ప్రతిభ కనబరిచి వైద్య కళాశాలలో సీటు పొందడం అభినందనీయమని తెలిపారు. నాణ్యమైన విద్య అందించి మైనారిటీ విద్యార్థులను శక్తివంతం చేయడంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీలత, ప్రత్యూష, కోటేశ్వరరావు, సుధాకర్ నాయక్, ప్రసాద్, ప్రోగ్రాం అధికారి శివ ప్రతాప్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, విజిలెన్స్ అధికారులు తాహెరుద్దీన్, అబ్దుల్ నజీర్, విద్యా సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సరిహద్దులో పులి సంచారం

**బెజ్జూర్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** మండలంలో సోమవారం పులి సంచరి స్తున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. కాగజ్ నగర్ మండలం లోని మాండ్వా, గన్నారం, ఆరెగూడ, మోసం గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రా మ పంచాయతీ కార్యదర్శులు, అటవీశాఖ అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. అడవిలోకి వెళ్ళరాదని తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** ఎనిమిది మంది పేకాట రాయుళ్ల పై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. సిర్పూర్ టి మండలంలోని లొనావెల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సోమవారం ఉదయం దాడి చేసి 8 మంది పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 17 వేల 670 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫేషియల్ రికగ్నైజేషన్ హాజరు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు విద్యాసంస్థల్లో వంద శాతం ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులు అందరూ ప్రభుత్వ విద్యాసంస్థలను నిరంతరం తనికి చేస్తూ ఉండాలని చెప్పారు. ఈ నెల 15 వ తేదీ నుంచి నవంబర్ 14 వ తేదీ వరకు పశువుల్లో ఫుట్ అండ్ మౌత్ వ్యాధి నిర్మూలనకు గాను టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న వరద నష్ట నివారణ బకాయిలు చెల్లించేలా తహశీల్దార్లు చొరవ చూపాలని పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పద్దైన తెరుచుకోని పాఠశాల

## సార్ కోసం వేచి ఉన్న పిల్లలు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** జిల్లాలో గిరిజన పాఠశాలల నిర్వహణ అధ్వాన్నంగా తయారైంది. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం పట్టింపు లేని కారణంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సోమవారం ఆసిఫాబాద్ మండలంలోని బానర్ గొంది గిరిజన ప్రాథమిక పాఠశాల ఉ.10గంటలు దాటిన తెరుచుకోలేదు. పాఠశాలకు వచ్చిన పిల్లలు సార్ రాకకోసం స్కూల్ ఎదుట ఎదురు చూస్తూ కూర్చున్నారు. గతంలో సైతం ఇదే తరహాలో వ్యవహరించగా అధికారులకు ఫిర్యాదు చేసిన అతనిలో ఎలాంటి మార్పు



రాలేదని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కార్తీక్ ఆరోపించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహారించిన టీచర్‌పై తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అందరి సహకారంతోనే జిల్లాకు అవార్డులు

**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** అందరూ అధికారుల సహకారంతోనే జిల్లాకు అవార్డులు రావడం జరుగుతుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. నీతి ఆయోగ్ యూజ్ కేస్ చాలెంజ్‌లో భాగంగా జిల్లాకు 4 అవార్డులు వచ్చినందున కలెక్టర్ రాజర్షి షాను అధికారులు సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. విద్య, సామాజిక అభివృద్ధి, ఆరోగ్యం, పోషణ విభాగాల్లో అవార్డు రావడం జరిగిందన్నారు.



# బీసీలకు 42 శాతంతో స్థానిక ఎన్నికలను నిర్వహించాలి

**జన్నారం, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

హైకోర్టు ఇచ్చిన స్టే ని వేకెట్ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ తో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ .. బీసీ జాతీయ రాష్ట్ర బీ సీ సంఘాల పిలుపు ననుసరించి మండల బీసీ సంఘం తరపున జాతీయ రహదారుల దిగ్బంధం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రములో రాస్తా రోకో నిర్వహించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన బీసీలకు 42 శాతం హామీని నిలబెట్టుకోవాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో కుల గణన చేపట్టడమూ అసెంబ్లీలో బీ సీ బిల్లు ప్రవేశపెట్టే ఆమోదించడమూ, గవర్నర్ కి బిల్లును పంపించడం చివరికి జీ ఓ నెంబర్ 9 నీ విడుదల చేయడం జరిగిందన్నారు.. ఈ విషయంగా రెడ్డి జాగృతి సంఘం తరపున హైకోర్టులో కేసు వేయడం వలన స్టే విధించింద దారుణం అన్నారు . దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయినాయనీ, మండిపడ్డారు. హైకోర్టు ఇచ్చిన స్టే వేకేట్ చేసి 42 శాతం బీ సీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరుతూఅన్నారు. ధర్నా చేస్తున్న సమయంలో రోడ్డు కిరువైపులా భారీ వాహనాలు నిలిచిపోవడంతో స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి బీసీ సంఘ నాయకులతో మాట్లాడడంతో ధర్నాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నరసయ్య మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ , జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ , మాజీ ఎంపిటిసి రాగుల శంకర్ , ప్రధాన కార్యదర్శి సంద



గోపాల్, విజయ్, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు రవి మహేంద్ర సంఘం నాయకుడు మల్లయ్య రాజయ్య , ఒడిపెల్లి రామన్న ఒడిపెల్లి రాజేష్, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంద్ర పురుషోత్తం, పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, మంచిర్యాల జిల్లా కో-కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, మున్నూరు కాపు సంఘం పొనకల్ పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## డీసీసీ అధ్యక్ష పదవి కోసం నామినేషన్

**బెజ్జూర్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి కోసం బెజ్జూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్ సోమ వారం జిల్లా కేంద్రంలో నామినేషన్ వేశారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బెజ్జూర్ గ్రామానికి చెందిన రాచకొండ శ్రీవర్ధన్ సిర్పూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా పట్టుకుని పనిచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా పనిచేస్తూ, సిర్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా 25 సంవత్సరాలు సాగుతు న్నారు.పదవులను ఆశించకుండా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్నారు. డీసీసీ అధ్యక్ష పదవి కోసం జిల్లా కేంద్రంలో ఏసీసీ పరిశీలకుడు, నరేష్ కుమార్‌ను నియమించాలని, అభిప్రాయాన్ని తెలియజేశారు.

## కంపు కొడుతున్న కాలనీ



**వాంకిడి, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీ పారిశుద్ధ్యం లోపించింది. గత నెల రోజుల నుంచి పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో డ్రైనేజీ లో మురుగు నీటి నిల్వ తో పాటు చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దోమల వృద్ధి చెంది స్థానిక ప్రజలు విష జ్వరంతో ఆస్పత్రి పాలవుతున్నారు. ఇంద్రనగర్ కాలనీ లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం తో కాలువల్లో మురుగు నీరు నిల్వ పెరిగి అధ్వాన్నంగా మారాయి. వారం పది రోజుల ఒక్కసారి డ్రైనేజీలను శుభ్రం చేయాల్సి ఉన్నా.. గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. జీపీ అధికారులు స్పందించి కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వాలు మారినా.. బతుకులు మారలేదు!

**తాంసి, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ బతుకులు మారలేదని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని తాంసి మాలీ సంఘం మహాజన్ ఆశన్న ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం తాంసి మండల కేంద్రంలో మాలీల జెండా పండుగ వారోత్సవాలలో భాగంగా జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల ఆశయ సాధన, మాలీల ఉద్యమ హక్కుల సాధనకు 10 అక్టోబర్ 2002న ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు. విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయలలో వెనుకబడి ఉన్నామని ఎస్టీ హోదా బిల్లును ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలిపి మాలిలకు ఎస్టీ హోదా కల్పించాలన్నారు. కార్యక్రమంలో మాలి మహా సంఘం నాయకులు గంగారాం, విఠల్, మాజీ సర్పంచ్ కృష్ణ, క్రాంతి యువజన సంఘం అధ్యక్షులు అశోక్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.



## ఐటీడీఏ ముందు విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా



**ఉట్నూర్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

బెస్ట్ అవలేబుల్ స్కీం లో చదువుకుంటున్న ఎస్టీ విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా నిధులు మంజూరు చేయకపోవడంతో పాఠశాలలకు విద్యార్థులను రానివ్వడం లేదని.. ఇక మా బిడ్డలకు సదువులేట్లనని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ పీఓ ఛాంబర్ ముందు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా ఎంపిక చేసిన బెస్ట్ అవలేబుల్ స్కీం ద్వారా నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థులకు గత మూడేళ్ల నుంచి నిధులు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దసరా సెలవులు ముగిసి వారం గడుస్తున్న ఆయా పాఠశాలల్లో తమ విద్యార్థులను రానివ్వడం లేదన్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి మా విద్యార్థులకు తగు న్యాయం చేసి విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేయాలని కోరారు. అనంతరం ఐటీడీఏ అధికారులతో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడారు. ఈ ధర్నాలో బెస్ట్ అవలేబుల్ స్కీం విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం

**లోకేశ్వరం, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

అక్టోబర్ మండలంలోని కనకాపూర్ గ్రామంలో సోమవారం మున్నూరు కాపులో సంఘ భవనంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఒకరికొకరు కండువాలు కప్పుకొని సందడిగా గడిపారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ..అందరూ కలిసికట్టుగా ఉండి రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు దెబ్బడి భూమన్న, ఉపాధ్యక్షుడు బోడోల్ల రాజు, క్యాషియర్ బైరి సుదర్శన్,రైటర్ క్యామ రమేశ్, సభ్యులు నక్క రుకేశ్, దేవేందర్, బోడోల్ల పోశెట్టి, క్యామ గంగాధర్, నక్క చిన్న లస్మన్న మున్నూరు కాపు యువకులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సోయా కొనుగోళ్లు ఎప్పుడు..?

**ముథోల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

సోయ కొనుగోళ్లను ప్రభుత్వం ప్రారంభించకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ప్రభుత్వం మద్దతు ధరకు సోయపంట కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు. ముథోల్ నియోజకవర్గంలో పది రోజులుగా సోయపంట కోతలు జోరుగా కొనసాగుతున్నాయి. రైతుకు పంట కోతకు, మర పట్టిన వారికి ఇవ్వడానికి డబ్బులు అత్యవసరం. చేతికి వచ్చిన పంటను అమ్ముకోవడానికి వెళ్లిన రైతులను దళారులు నిలువున దోచుకుంటున్నారు. ప్రభుత్వం మద్దతు ద్వారా క్వింట సోయకు 5328?గా ఉంది. దళారులు మాత్రం క్వింటాకు 4200? గా కొనుగోళ్లు చేస్తున్నారు. తేమ పేరుతోనూ, రంగు మారింది అంటూ క్వింటాకు 2,3,ల తరుగు తీస్తున్నారని, ధరను సైతం తగ్గిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఆలస్యం అవుతుంది. దీంతో రైతులు క్వింటాకు 1100 రూపాయల వరకు నష్టపోతున్నామని వాపోతున్నారు.



జిల్లాలో లక్షకుపైగా ఎకరాల్లో సోయ పంట సాగయింది. కుబీర్ మండలములో పత్తి పంట కంటే సోయ పంట విస్తీర్ణం సాగు విస్తీర్ణం అధికంగా ఉంది. సంబంధిత శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించారని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**జన్నారం, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసమే ప్రజావాణి నిర్వహిస్తున్నామని జన్నారం ఎంఆర్ఓ రాజ మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. స్థానికంగా పరిష్కారమయ్యే సమస్యలను ఇక్కడే పరిష్కరించి, సాధ్యం కాని వాటిని కలెక్టరేట్‌కు పంపిస్తామని తెలిపారు. ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## టాస్ సర్వేను విజయవంతం చేయాలి

**జన్నారం, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

జన్నారం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలో గాంధీ నగర్ లో రాండమ్ సర్వే నిర్వహించడం జరుగుతుందని అలాగే మండలంలోని జన్నారం గాంధీనగర్ లో అక్టోబర్ 13,14 తేదీలలో రోటి గూడ గ్రామం గీత నగర్ లో15,16 తేదీలలో మురిమడుగు గ్రామంలో 17, 18 తేదీలలో కవ్వాల గ్రామంలో 21 ,22 తేదీలలో బోదకాలు సర్వే నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులందరూ సహకరించాలని జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ అన్నారు. గాంధీనగర్ లో జరిగిన సర్వేలో డాక్టర్ లక్ష్మి ,రాంబాబు ,హెల్త్ సూపర్వైజర్, కొల్లూరి కమలాకర్ హెల్త్ అసిస్టెంట్ ,పోచయ్య హెల్త్ అసిస్టెంట్ సుభక్త ఏఎన్ఎం సత్యం ల్యాబ్ టెక్నీషియన్ మాధవి వజ్రమాల ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం




**జన్నారం, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రోటి గుడా గ్రామానికి చెందిన పులి శెట్టి భాగ్యలక్ష్మి నగేష్ నా కూతురు పులిశెట్టి అశ్రుత ఇటీవల వెలువడిన ఎంబిబిఎస్ ఫలితాలలో ఎంబీబీ ఎస్ సీటు సాధించడంతో ఆ గ్రామస్తులు సోమవారం సన్మానించారు. అశ్రుత ఎంబిబిఎస్ పూర్తి చేసి మంచి డాక్టర్ ఉద్యోగం సంపాదించి పేద ప్రజలకు తమ వైద్య సేవలు అందించాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో రోటిగుడా గ్రామస్తులు అశ్రుత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దేవాపూర్‌లో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**కాసిపేట, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామంలో ఆదివారం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పార్టీ కార్డులను బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పంపిణీ చేసి వివరించారు. ముందుగా దేవాపూర్ లోని కొమరం భీమ్ విగ్రహానికి కాంగ్రెస్ బాకీ కార్డు అందజేసే ప్రయత్నం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడానికి గ్యారెంటీ కార్డు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వెంట బి ఆర్ ఎస్ నాయకులు రమణారెడ్డి తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ గూడేల్లో గుస్సాడీ సందడి

**బోథ్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

సోనాల మండలంలోని వజ్జర్, మహాదుగూడ, పార్డి (కే )గ్రామాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని సోమవారం ఆదివాసీ గ్రామాల్లో గుస్సాడి టోపీలకు ప్రత్యేక పూజలు చేసి భోగి పండుగ జరుపుకున్నారు. పలువురు మాట్లాడుతూ దీపావళి ముందు భోగి పండుగ నిర్వహించి గుస్సాడీ టోపీలకు గ్రామ ప్రజలు నైవేద్యం పెట్టి పూజలు చేస్తారు. గుస్సాడీలు తయారు అయిన తర్వాత ఆదివాసి గూడాలలో ఒక ఊరు నుంచి వేరే ఊరికి వెళ్లి దండారి కమిటీ సభ్యులు పటేల్ దేవరి మహాజన్ అక్కడ పూజలు చేస్తారు. ఈ పండుగ ఆదివాసీలకు పెద్ద పండుగ అని వారం రోజులు భక్తితో ఉండి పూజలు చేస్తారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పురుషోత్తం మహాజన్, సీడం పురుషోత్తం, యూత్ సభ్యులు, గ్రామ సహాయ కార్యదర్శి కొమరం మాణిక్ రావు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంచార్జీ రేంజ్ ఆఫీసర్‌గా లక్ష్మీనారాయణ .. నేడు బాధ్యతల స్వీకరణ

**జన్నారం, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని ఇందన్ పల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా బెల్లంపల్లి డివిజన్ కుషనపల్లి రేంజ్‌లో విధులు నిర్వహిస్తున్న జీ లక్ష్మీనారాయణను నియమిస్తూ ఎఫ్డిపిటి శాంతారం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు ఇక్కడ పనిచేసిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీధర చారి విధుల్లో నిర్లక్ష్యం వహించిన కారణంగా సస్పెన్షన్కు గురికావడంతో అతని స్థానంలో లక్ష్మీనారాయణను నియమించడం జరిగింది ఈ సందర్భంగా లక్ష్మీనారాయణను చరవానిలో సంప్రదించగా తనకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని కలప స్మగ్లింగ్ ను అరికడతానని తనకు ఇంతకుముందు జన్నారం అటవీ డివిజన్లో పనిచేసిన అనుభవం ఉందని ఆయన అన్నారు.



## ఆరుగురు చిన్నారులకు ఆసరాగా నిలిచిన సామాజిక సేవకులు



**జైనూర్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలోని మోడిగూడ గ్రామానికి చెందిన కనక భీమ్రావ్ గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భార్య రెండు సంవత్సరాల క్రితమే మృతి చెందగా,వారి పిల్లలు ఆరుగురు చిన్నారులు పూర్తిగా అనాథలుగా మిగిలారు. ఈ విషాదకరమైన ఘటన సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగులోకి రావడంతో పలువురు సామాజిక కార్యకర్తలు స్పందించారు.ఈ రోజు మోడిగూడకు చేరుకొని చిన్నారులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. వారికొరకు నగదు 67000 ( అరువై వేయులు రూపాయలు) సహాయం, బట్టలు, తదితర వస్తువులు అందించారు. చిన్నారుల భవిష్యత్తు బాగుండాలంటే ప్రభుత్వం మరియు సామాజిక దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని నిధి సేకరణ సామాజికవేత్తలు చాహకటి శ్యామ్ రావ్, మడ పచ్చి అర్జున్, సిడం రాంచంధర్, మాడవి భరత్ భూషన్ అన్నారు. ఈ సహాయక కార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులు .ఆత్రం భుజంగారావు, మెస్రం శేఖర్, కనక భూచ్చిరాం, కనక వెంకటేశ్వర్ రావు, ఆత్రం చొక్కరావు, ఆత్రం ధర్మారావు, చాహకటి సంజీవ్ ఆదివాసీ నాయకులు: మెశ్రం బాధిరావు, సిడం జగనాథ్ రావు, మెశ్రం గోవింద్రావు, అడ. అమృతరావు, కనక జ్యోతిరాం, మాడవి భారత్ భూషన్, జూగ్నక్ ధర్మేందర్, మాడవి తుల్సిరాం గ్రామస్థులు: మెశ్రం గోవింద్రావు, కొట్నాక పావు, మారుస్కోలా జూగాది రావు, సైనిక్ రావు, రాంచందర్ ఇతర ప్రముఖులు: గ్రామ పటేల్ దేవరీ మహాజన్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు.... అనాథలైన చిన్నారుల వివరాలు: బొజ్జిరావు రాజ్ కుమార్ సంధ్యారాణి సంతారాన్ని మాన్కు దేనేష్ ఈ ఆరుగురు చిన్నారులకు సురక్షితమైన జీవితం, మంచి విద్య, ఆధారమైన భవిష్యత్తు కల్పించడానికి ప్రభుత్వం మరియు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు... ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పాదాభివందనాలు.. మీరే దైవసమణులు.. నీ సామాజిక కార్యకర్తలు పేర్కొన్నారు.

## సీపీఐ నేత గుండా మల్లేష్ 5వ వర్ధంతి

**బెల్లంపల్లి, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం సీపీఐ కార్యాలయలో అపార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన దివంగత నేత గుండా మల్లేష్ 5వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో గుండా మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడారు. అమరజీవి గుండా మల్లేష్ సామాన్య రైతు కుటుంబంలో పుట్టి భారత కమ్యూనిస్టు పార్టీలో అంచలంచెలుగా ఎదిగి నాలుగుసార్లు బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం అందించారు. తుది శ్వాస వరకు ప్రజలు, కార్మికుల కోసం పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి, మాజీ ఎంపీపీ, మల్లయ్య బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు గుండా సరోజ, జిల్లా




అధ్యక్షులు బొల్లం సోని, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్, పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, డి హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు డిఆర్ శ్రీధర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం, శనిగారపు రాజేందర్, స్వామి దాస్, రత్నం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలి

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫన్ రవీంద్ర

**మంచిర్యాల, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

2025-26 ఖరీఫ్ వరి ధాన్యం సేకరణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫన్ రవీంద్ర అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, సహకార, రవాణా శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్ వరి ధాన్యం సేకరణకు సంబంధించి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లా పరిధిలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యం కొను గోలు, రవాణా, చెల్లింపు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరతో రైతుల నుండి ధాన్యం సేకరించి, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు, సేకరణ ప్రక్రి య ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగే విధంగా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య మాట్లాడుతూ వరి ధాన్యం సేకరణ ప్రక్రియ జిల్లాలో సమర్థవంతంగా జరిగే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆయాపోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం


**కాగజ్‌నగర్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ఎంపీపీఎస్ కోయవాగు ఉర్దూ మీడియం పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకై ఆయా పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. మండలానికి చెందిన 18 నుంచి 44 సంవత్సరాల వయసు కలిగి 7వ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు అర్హులన్నారు. ఆసక్తి గల మహి ళలు 16 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# పార్డి గ్రామంలో భక్తి శ్రద్ధలతో మొదలైన సప్తాహ వేడుకలు



**కుభీర్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని పార్డి(కె) గ్రామంలోని శ్రీ దక్షిణముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం సప్తాహ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకల నేపథ్యంలో ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు శ్రీ రాజరాజేశ్వరాలయాలను ఆకర్షణీయంగా అలంకరించారు. సోమవారం ఉదయం స్వామివారికి, శివలింగానికి అభిషేక, పుష్పార్చన పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో స్వామి వారి చిత్రపటం వద్ద శ్రీఫలాన్ని ఉంచి దైవనామస్మరణతో భజనలు చేస్తూ సప్తాహ వేడుకలను ప్రారంభించారు. స్థానిక ఆలయాల వద్ద కాషాయ జెండాలను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా ఏడు రోజులపాటు ప్రతిరోజు రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కీర్తనకారులు కీర్తన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో హరిపాట్, భజన కార్యక్రమాలు కొనసాగుతాయి. 19వ తేదీ రాత్రి గ్రామాలనుండి భజన దిండిలతో జాగారం జరగనుంది. తెల్లవారుజామున కాకడ హారతి, ఉదయం శోభాయాత్ర అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమం, తరువాత అన్నదాన కార్యక్రమంతో వేడుకలు ముగియనున్నాయి. సప్తాహ వేడుకల్లో గ్రామస్తులు, భజనకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు

### ఎస్పీ కాంతిలాల్ పాటిల్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పి కాంతిలాల్ పాటిల్ ప్రజల నుండి పలు ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధించిన అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను చట్టపరమైన మార్గాల్లో పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా, మూడో వ్యక్తి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే వాటిపై చర్యలు తీసుకుని, బాధితులకు తొందరగా న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.



## పట్టుదలతో ముందుకు సాగాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
పట్టుదల క్రమశిక్షణతో ముందుకు సాగాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న బ్యాడ్మింటన్ శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి తో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకొన్నారు. ఈ మేరకు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన మంచిర్యాలలో జరిగే ఉమ్మడి జిల్లా జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచాలని సూచించారు. క్రీడల్లో రాణించాలంటే శిక్షణ తరగతులను తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమం లో సాయి, కబీర్ దాస్ తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్యేను పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల

**నిర్మల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాతృమూర్తి లక్ష్మీనరసమ్మ ఇటీవల మృతి చెందడంతో మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం పరామర్శించారు. లక్ష్మీనరసమ్మ చిత్రపటానికి పూల మాలవేసి ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## ఉపాధ్యాయులు కాలానికి కనుగుణంగా బోధించాలి

**లక్సెట్టిపేట, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయులు మారుతున్న కాలానికనుగుణంగా నూతన బోధన పద్ధతులను అవలంభించాలని మండల విద్యాధికారి శైలజ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాల/కళాశాలలో జన్నారం, దండేపల్లి, లక్సెట్టిపేట మండలాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృజనత్మాకత తో కూడిన బోధన పద్ధతులు విద్యార్థులకు జీవితాంతం గుర్తు ఉంటాయని, ఉపాధ్యాయులు ఆ దిశగా ఆలోచించాలని సూచించారు. ముఖ్యంగా ఫిజికల్ సైన్స్‌లో బోధన ప్రమాణాలు ఎంతో అవసరమని ఆమె వివరించారు. ఏ బుక్ ఆన్ డిజిటల్ లీటరసీ గురించి మూడు రోజులు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సమాజంలో



వస్తున్నా మార్పులకనుగుణంగా తమను తాము మలచుకోవాలని హితబోధ చేశారు. గురుకుల పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ లో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రమ కళ్యాణి, ఎస్ఆర్పీలు రాజన్న, అంజన్న, ఆర్పీలు ఏం శ్రీనివాస్,ఎన్ శ్రీనివాస్, రాజేందర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యలుంటే నిర్భయంగా ఫిర్యాదు చేయండి

**నిర్మల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ప్రజలకు ఏ అవసరాలు వచ్చినా సమస్య ఉన్న పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో పోలీసుల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను ఓపికగా విన్నారు. కుటుంబ సమస్యలతో వచ్చిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ఉపేందర్ రెడ్డి పోలీసులు పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన



**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పథకంలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి సోమవారం ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. పాఠశాల యాజమాన్యాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో తమ పిల్లలను పాఠశాలలకు అనుమతించడం లేదని ఆరోపించారు. దసరా సెలవుల తర్వాత పిల్లలను స్కూల్లో దింపి రావడానికి వెళ్తే రావద్దంటున్నారంటూ తల్లిదండ్రులు వాపోయారు. టీసీలు ఇవ్వాలని కోరినా పాఠశాల యాజమాన్యాలు ఎందుకు నిరాకరిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయలేయకపోతే తాము ఏమి చేయలేని పరిస్థితి ఉందని అధికారులు సమాధానం ఇస్తున్నారని తెలిపారు. పాఠశాలలకు నిధులు విడుదల చేసి పిల్లల చదువులు కొనసాగేలా చూడాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.



## భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కారం పరిష్కరించడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి సంబంధించిన భూ సమస్యను అతి తక్కువ సమయంలో పరిష్కరించినందుకు గాను సంబంధిత గ్రామస్తులు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి మొక్కను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు, మొఖా, సర్వే నెంబర్లు ఇతర పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఇందు కొరకు రాజస్వ మండల అధికారి, తహసిల్దార్, ఆర్.ఐ. లతో బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిస్సింగ్ సర్వే నెంబర్, ప్రాంతాల మార్పు, ప్రభుత్వ భూములు, సాదాబైనమా, అటవీ భూములు, హద్దుల నిర్ధారణ, ఇతర భూములకు సంబంధించి భూ భారతి కార్యక్రమంలో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భూ వివాదాలపై న్యాయస్థానం కంటే ముందు తమను సంప్రదిస్తే సమగ్ర విచారణ జరిపి అసలైన పట్టదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, న్యాయస్థానాలలో కొనసాగుతున్న భూ వివాదాలకు సంబంధించిన కేసులపై ఎలాంటి చర్యలు తీసుకోబడవని తెలిపారు. జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన 457 ఎకరాలకు సంబంధించిన 170 కుటుంబాలు దాదాపు 100 సంవత్సరాలుగా భూ సమస్యలతో బాధపడుతున్నారని, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం !



**లోకేశ్వరం, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

కనకాపూర్ గ్రామంలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు ఇంటి పక్కనుండే విద్యుత్ తీగలు ప్రాణాలను హరించే స్థితిలో.ఈ తీరుపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. కనకాపూర్ గ్రామంలో ఓ కాలనీలో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు రైతుల ప్రాణాలను హరించే స్థితిలో ఉన్నాయి.ఈ తీరుపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై కాలనీ వాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన ఇర్ల నడిపి భోజన, ఇర్ల పెద్ద భోజన్న, ట్రాక్టర్ తో ఇంటికి దాన్యం సోయలు,తేవాలంటే వాహనదారులు రావడం లేదు విద్యుత్ తీగలు మరి కిందికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని వాపోతున్నారు.స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండడం,పాత స్తంభాలు శిథిలావస్థకు చేరడం విరిగి ఇంటిపై పడుతుందేమో అని ఎప్పుడెప్పుడు కూలిపోతుందో అని అన్న భయం ఆ ఇంటి వాసులు కాలనీవాసులు సరి చేయకపోతే ప్రమాదం జరిగే దుస్థితి ఏర్పడిందని తెలిపారు. గాలులు వీస్తున్న సమయంలో తీగలు ఒకదానికొకటి తగలడంతో షార్ట్ సర్క్యూట్‌లు జరుగుతున్నాయని, కొన్నిసార్లు తీగలు తెగి నేలపై పడుతున్నాయని తెలిపారు. గతంలో ఇదే విద్యుత్ తీగల వల్ల రెండు మూడుసార్లు మంటలు చెదరయ్యాయి గుర్తుచేశారు.

**నాలుగు సంవత్సరాలుగా ఫిర్యాదు చేస్తున్నా స్పందన లేదు..**

కాలనీవాసులు ఈర్ల నడిపి భోజన్న మాట్లాడుతూ...గత నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నానని,కానీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు.పాత స్తంభాలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని,తీగల ఎత్తును పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా. మూగజీవాలు ప్రాణాల మీదకు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. గ్రామంలో ఇతర ప్రాంతాల్లో కూడా విద్యుత్ తీగలు అత్యంత తక్కువ ఎత్తులో వేలాడుతుండటంతో



ఎత్తైన వాహనాలు, ట్రాక్టర్లు వెళ్లే సమయంలో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు చెప్పారు. గణపతులు దుర్గా మాతలు తిరిగే ఆ వీధుల గుండా వెళ్లేటప్పుడు కూడా కొన్ని చోట్ల సురక్షితంగా లేవని, వెంటనే చర్యలు తీసుకోకపోతే తీవ్ర ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.. చేరవాణిలో ఏఈఈని విచారణ కొరగా.. స్పందించలేదు.



మంత్రి చేతుల మీదుగా

## తెలంగాణ కీర్తి పురస్కార్ అవార్డు

**బెల్లంపల్లి, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణానికి చెందిన సామాజిక సేవాకర్త ఎండీ ఉస్మాన్ కు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ కీర్తి పురస్కార్ అవార్డును సోమవారం అందజేశారు. గత కొన్ని నెలలుగా ఉస్మాన్ పాషా తాజ్ బాబా సేవా సమితి అనే సంస్థ ద్వారా నిర్వహిస్తున్న పలు సేవ కార్యక్రమాలకు గుర్తింపుగా మినిస్టర్ ఛాంబర్‌లో అవార్డ్‌ను ప్రధానం చేశారు.

ఏఐసీసీ పరిశీలకులను

## కలిసిన కంది శ్రీనివాస్ రెడ్డి



**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం నిర్మల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్‌ను ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంఛార్జ్ కంది శ్రీనివాస రెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి ఆదిలాబాద్ నియోజక వర్గం గురించి వివరించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.

## చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు



**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే ఉపేక్షించేది లేదని అదిలాబాద్ టూ టౌన్ సీఐ నాగరాజు తెలిపారు. పట్టణంలోని రహదారిపై జన్మదిన వేడుకలను జరుపుకున్న సంజీవనగర్ కాలనీకి చెందిన ఐదుగురు యువకులు షేక్ బబ్లూ, సయ్యద్ నవీద్, ఎండీ సల్మానఉద్దీన్, అముల్ మౌచీపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించడం ఏమాత్రం సమంజసం కాదని హెచ్చరించారు.

## ఇద్దరు బడా రియల్టర్లు అరెస్ట్

**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న భూమిని నకిలీ ధ్రువపత్రాలతో కబ్జా చేయడానికి యత్నించిన ఇద్దరు రియల్టర్లను అరెస్టు చేశామని డీఎస్పీ జీవన్ రెడ్డి సోమవారం తెలిపారు. ఇటీవల కాలంలో ఇద్దరు రియల్టర్లు రమేష్ శర్మ, ఇబ్రహీం మహమ్మద్ నకిలీ పత్రాలు తయారు చేసి భూమిని ఇతరుల పేర్లపై మార్పు చేశారు. వారి నుంచి తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.



# ప్రజావాణిలో121 దరఖాస్తులు



**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయా మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపుకలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఆయా ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని, దరఖాస్తుదారుని అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధిష్ట వ్యవధిలో, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన 121 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, ముఖ్యంగా హౌసింగ్, రెవెన్యూ, వ్యవసాయం, తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అనంతరం పెండింగ్ దరఖాస్తుల పై ఆరా తీసి తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటి కలెక్టర్ వంశీ కృష్ణ రెడ్డి, ఆర్డీవో స్రవంతి, రెవెన్యు విభాగం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటే



**లక్షెట్టిపేట, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ప్రజలను మో సం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవటే అని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు అన్నారు. మండలంలోని జెండవెంకటాపూర్ గ్రామంలో సోమవారం మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలపై ప్రజలకు అవగాహన కల్పిస్తు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అబద్దపు హామీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. సుమారు 420 హామీలు ప్రజలకు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవే

**మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు**

ర్చలేదని విమర్శించారు. కానీ బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ముందుంటుందని ఇప్పటి వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ప్రజలకు అవసరం ఉన్న ప్రతీ పథకం ఎధావిధిగా అందించిందన్నారు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన ఉంటుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలపై విడుదల చేసి బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో డీసీఎమ్మెస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్, యూత్ అద్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.



అటవీ అధికారులు సాగు

## భూముల జోలికి రాకుండా చూడాలి

**కాసిపేట, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

సాగు చేసుకుంటున్న భూముల్లోకి ఫారెస్ట్ అధికారులు వచ్చి అటవీ భూమంటూ ఇబ్బందులు పెడుతున్నారని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ సునీల్ కుమార్‌కు ఆత్మ చైర్మన్ రైతు సత్తయ్య ఆధ్వర్యంలో వేర్వేరుగా పెద్దనపల్లి రైతులు వినతిపత్రం అందజేశారు. ఫారెస్ట్ శాఖ తమ జోలికి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. 1977లో రైతులకు లావన్ పట్టా సర్టిఫికెట్లు జారీ చేశారని, అప్పటి నుంచి ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్టీ, ఎస్సీలకు అందించిన భూమి అటవీ శాఖదని భయబ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేడ సమ్మయ్య, మడిపెల్లి తిరుపతి, దేవక్క, ధర్మయ్య, వెంకటస్వామి, తిరుపతి, రామకృష్ణ, నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల చెల్లింపుల్లో కోత విధించొద్దు

**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇళ్ల చెల్లింపులను పంట రుణం కింద కోత విధించవద్దని మల్లెపూల సుజాత బ్యాంక్ అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడతలో భాగంగా విడుదలైన రూ.లక్ష తీసుకుందామని వెళ్ళగా బ్యాంకు అధికారులు పంట రుణాన్ని మినహాయించి రూ. 52, 500డబ్బులను ఇచ్చారని, దీంతో మిగతా ఇంటి పనిని ఏవిధంగా చేసుకోవాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనప కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్థాన్ మండలాధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కెరమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ మహిళలు తమ గ్రామము ఏజెన్సీ పరిధిలో ఉన్నందున గిరిజనేతర గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండలం బిబ్రా గ్రామానికి చెందిన మేడి తిరుపతి గౌడ్ తాను గతంలో కొనుగోలు చేసిన భూమిని తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం దేవులవాడ గ్రామస్తులు తమ గ్రామం నుండి వెళుతున్న జాతీయ రహదారిపై యు టర్న్ అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం పుంజుమెర గ్రామానికి చెందిన రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన దేవాగడె మయూరి తాను పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసానని, దివ్యాంగురాలు అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైనూర్ మండలం రాసి మెట్ట పంచాయతీ పరిధిలోని సుంగాపూర్ గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ తెగల కొలాం వాసులు తమ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లింగాపూర్ మండలం పిక్లాతండాకు చెందిన రాథోడ్ రవీందర్ తాను తన పొలంలో సాగు చేస్తున్న పంటలను అడవి పందులు ధ్వంసం చేసినందున నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### ప్రాజెక్ట్ నిర్మాణానికి కేంద్రం
## సహకరించేలా కృషి చేస్తా

**కాగజ్‌నగర్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణనికి కేంద్రం నుంచి కూడా సహకారం అందేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హరీష్ బాబు సోమవారం తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్ట్ అర్ధాంతరంగా నిలిచిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాజెక్టు పూర్తయితే నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు.

### తెలంగాణ నూతన క్రికెట్
## అసోసియేషన్ కార్యవర్గం



**బెల్లంపల్లి, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** హైదరాబాద్ కోఠి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాలులో టి.సి.ఏ. రాష్ట్ర ఎస్సీ మాజీ అధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ నేతృత్వంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సోమవారం మంచిర్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్ తెలిపారు. నూతన టిసిఏ రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు బి.బి. పాటిల్, ప్రధాన కార్యదర్శిగా ధరం గురువారెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ప్రేమ్ చందర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నుంచి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి మడే రాజేష్, కో ఆర్డినేటర్ జాడి శేఖర్, కోచ్ అల్లం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం

**బెజ్జూర్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**



పురుగుల మందు సేవించి ఒకరు ఆత్మహత్యాయత్నానికిపాల్పడిన సంఘటన బెజ్జూర్ మండలం మర్తడి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, బెజ్జూర్ మండలం మర్తడి గ్రామానికి చెందిన బోర్‌కట్ మల్లయ్య సోమవారం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు ప్రయత్నిం చారు. ఇదంతా జరగడానికి ముందు, అదే గ్రామానికి చెందిన మన్నెంపెల్లి ఓనయ్య దంపతులతో బోర్‌కట్ మల్లయ్యకు గొడవ జరిగింది. ఆ సంఘటనపై మన్నెం పెల్లి దంపతులు బెజ్జూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మల్లయ్య పై కేసు నమోదు కావడంతో, మల్లయ్య మనస్తాపానికి లోనై ఆత్మహత్యకు ప్రయ త్నించాడు. బాధితుడు ఆత్మహత్యకు మర్తడి గ్రామానికి చెందిన బషరత్ ఖాన్ కారణమని సోషల్ మీడియాలో ప్రస్తావించినట్లు ప్రచారం. ఈ సమాచారం గ్రామస్తుల గమనానికి వచ్చిన తరువాత, మల్లయ్యను మొదట బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాగజ్‌నగర్ఆసుపత్రికి తరలించబడినట్లు తెలుస్తోంది. ఈ ఘటన పై బెజ్జూర్ ఎస్సై సర్దాజ్ పాషా సంప్రదించగా, తనకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

# కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన



**మంచిర్యాల, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** సుప్రీంకోర్టు చీఫ్ జడ్జి బీఆర్ గవాయిపై దాడిని నిరసిస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు నల్ల జెండాలతో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం అంటే భారతదేశం మీద దాడి జరిగినట్టేనని, నిందితున్ని వెంటనే అరెస్టు చేసి పూర్తి విచారణ జరిపించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో దేశవ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ అధ్యక్షతన జరిపిన ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జలంపల్లి శ్రీనివాస్ మాదిగ, పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి మల్లేష్ మాదిగ, సీనియర్ నాయకులు బానే, మల్లేష్ మాదిగ, నక్క అంజన్న, మల్లేష్, రాసపాక మల్లేష్ మాదిగ, ఇరువురాల మల్లేష్ మాదిగ, సతీష్, రాయమల్లు మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి సతీష్ మాదిగ, సీనియర్ నాయకులు సత్యనారాయణ, తగరం శ్రీనివాస్ మాదిగ, అవునురి భూమయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ గవాయ్‌పై దాడి రాజ్యాంగంపై దాడే



**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ పిలుపు మేరకు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా ఇంచార్జి సందే కార్తిక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యాలయం ఎదుట బైఠాయించి, నల్ల జెండాలను చేతపట్టుకుని నిరసన నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎంఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా ఇన్చార్జి సందే కార్తీక్ మాదిగ మాట్లాడుతూ... జస్టిస్ బి.ఆర్ గవాయ్ మీద రాకేష్ కిషోర్ అనే న్యాయవాది బూటు విసిరేయడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది కేవలం గవాయి మీద జరిగిన దాడి కాదు ఇది దేశ రాజ్యాంగన్నీ అనుసరిస్తున్న ప్రతి ఒక్కరి మీద జరి గిన దాడి అని పేర్కొన్నారు. దాడికి పాల్పడ్డ ఆ న్యాయవాదిని, ఈ దాడి వెనకాల ఉన్న రాజ్యాంగ విద్రోహ శక్తులను గుర్తించి సమగ్ర విచారణ చేపట్టలన్నారు. దేశవ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈనెల 17న అన్ని ఎమ్మార్వో ఆఫీసులో ఎదుట నిరసనలు, 22న హైదరాబాద్ నడిబొడ్డున భారీ ప్రదర్శన నిర్వహించబోతున్నందున వేలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యాలయంలో సీనియర్ నాయకు లు కాంబ్లే బాలాజీ మాదిగ, పసుల శ్రీకాంత్, సందూరి వినయ్ సాగర్, ఎల్లన్న, ఆరేపల్లి గణేష్, కల్లేపల్లి ప్రేమ్ రాజ్, సుభాష్ పాల్గొన్నారు.



# గుండా మల్లేష్ సేవలు చిరస్మరణీయం

**బెల్లంపల్లి, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)** సీపీఐ నేత మాజీ ఎమ్మెల్యే దివంగత గుండా మల్లేష్ సేవలు చిరస్మరణీయమని సీపీఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, నాయకులు అ న్నారు. సోమవారం దివంగత గుండా మల్లేశ్ 5వ వర్ధంతి సందర్భంగా సీపీఐ నాయకులు చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. బెల్లంపల్లి ఎ మ్మెల్యేగా మూడు సార్లు గెలిచి ప్రజల సంక్షేమానికి కృషి చేశారన్నారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి భారత కమ్యూనిస్టు పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ప్రజా సేవకే జీవితాన్ని అంకితం చేశారన్నారు. బడుగు, బలహీన పేద వర్గాల ప్రజల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గుండా మల్లేశ్ పదవి కాలంలో ఎంతో మంది నిరుపేదలకు భూమి, ఇల్లు, పంపిణీ చేశారని పేర్కొన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం ఎళ్లవేలలా ముందున్న మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్య క్రమంలో నాయకులు కామెర మల్లయ్య, బొంతల లక్ష్మీనారాయణ, సరోజ, రాజేశ్, అంబే ద్కర్, చంద్రమాణిక్యం, రత్నం రాజం, ప్రశాంత్, సమ్మయ్యలు పాల్గొన్నారు.

**కార్మిక ఉద్యమాల్లో గుండా మల్లేష్‌ది పెద్దన్న పాత్ర...**

కార్మిక ఉద్యమాల్లో గుండా మల్లేష్‌ది పెద్దన్న పాత్ర అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, పట్టణ కార్యదర్శి కలిందర్ఆలీఖాన్‌లు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో గుండా మల్లేష్ వర్ధంతిని ఘ నంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుర్పించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యేగా నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగం రవి, పౌలు, కిషన్‌రావు, సత్యనారాయణ, పోచన్న, శంకరయ్య, మొగిలి, లక్ష్మణ్, సాంబయ్య, మొండయ్య, రాయమల్లు, శంకర్ పాల్గొన్నారు. దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ వర్ధంతిని సీపీఐ నాయకులు సోమవారం సోమగూడెంలో ఘనంగా నిర్వహించారు. గుండా మల్లేష్ చిత్రపటానికి సీపీఐ మండల కార్యదర్శి దాగం మల్లేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాడి పోచం, కుర్సెంగ హన్మంతు, గట్టయ్య, గట్టు సర్వేశం, దాగం రాజలింగు, బండారి సత్తయ్య, పులి శంకర్, దుర్గం పోశం పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి కోసం మహిళా ఆత్మహత్యాయత్నం

## కలెక్టరేట్ భవనం ఎక్కిన బాధితురాలు



**నిర్మల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇల్లు బిల్లు కోసం కోసం ఓ మహిళ కలెక్టర్ భవనంలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం తీవ్ర కలకలాని సృష్టించింది. సోమవారం కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న బైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన గంగామణి కట్టుకున్న ఇల్లుకు ఇందిరమ్మ బిల్లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయం వచ్చింది. తమ గ్రామంలో తనకు ఇల్లు మంజూరు అయిందని అధికారులు చెప్పడంతో తాను ఇల్లు కట్టుకున్నానని ఇప్పుడు ఆన్‌లైన్‌లో లేకపోవడం వల్ల బిల్లులు ఇవ్వకుండా అధికారులు తిప్పుకుంటున్నారని ఆరోపించింది. ఇంటి నిర్మాణం కోసం అప్పులు తెచ్చానని ఇప్పుడు ప్రభుత్వం బిల్లు చెల్లించకపోతే తనకు చావే గతని పేర్కొంది. తనకు న్యాయం న్యాయం చేయాలని కలెక్టర్ భవనం మూడు అంతస్తు పైకి ఎక్కి కూర్చుంది అక్కడి నుండి దూకి చచ్చిపోతానని హెచ్చరించడంతో కలెక్టర్ కార్యాలయంలో తీవ్ర కలకలం రేపింది. సమాచారం తెలుసుకున్న అధికారులు పోలీసులు అక్కడ చేరుకొని బాధితురాలు గంగామనితో ఫోన్లో మాట్లాడారు. తాను అధికారులు చెప్తే తమ స్థలంలో ఇల్లు కట్టుకున్నానని ఇప్పుడు బిల్లు ఇవ్వకుండా ఏడు నెలలుగా ఇబ్బంది గురిచేస్తున్నారని కలెక్టర్ వచ్చి న్యాయం చేయాలని విన్నవించింది. కలెక్టర్‌తో మాట్లాడిస్తామని అధికారులు చెప్పడంతో కిందికి దిగిన గంగామని కలెక్టర్ ఛాంబర్‌కి వెళ్లి కలెక్టర్‌కు సమస్య వివరించారు. ఇందిరమ్మ ఇల్లు అనుమతి లేకపోవడం వల్ల బిల్లు రాక లేకపోతుందని తప్పకుండా న్యాయం జరిగేటట్లు చూస్తామని కలెక్టర్ చెప్పిన ఆమె వినిపించుకోలేదు. కలెక్టర్ అభిలాష అభినవ్ ఆమె సమస్యను చెప్పినప్పటికీ తనకు న్యాయం జరగలేదని భావించడమైన కలెక్టర్ ఛాంబర్‌లోని తన వెంట తెచ్చుకున్న చాకుతో చేతిపై ఘాట్లు వేసుకోవడంతో రక్తస్రావమైంది. వెంటనే కలెక్టర్ వైద్య సిబ్బంది రప్పించి చేతిపై ఉన్న ఘాట్లకు చికిత్స అందించి ఆమెను క్షేమంగా ఇంటికి పంపించాలని పోలీసులకు సూచించారు.



## నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు చర్యలు

**ఖానాపూర్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మండలంలోని విద్యుత్ వినియోగదారులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకున్నామని టీఎస్ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సాలియా నాయక్ ఆపరేషన్ అన్నారు. సోమవారం ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి సబ్ స్టేషన్‌లో రూ.70 లక్షలతో ఏర్పాటు చేసిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఆయన ప్రారంభించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు.

## టపాసులపై హిందూ దేవతల ఫోటోలు ముద్రించ వద్దు



**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

దీపావళి, ఇతర సందర్భంలో వాడే టపాసులపై హిందూ దేవతల ఫోటోలు ముద్రించకుండా నిషేధం చాలని డాక్టర్ హెచ్పీ వాజే సేవ సమితి అధ్యక్షుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యాలయంలో వెంకట్ రెడ్డి, బండారి దేవన్న, మంద అశోక్, చంద్రయ్య, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో



**నిర్మల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ మండలంలోని న్యూ పోచంపాడు ప్రాథమిక పాఠశాలను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 10 గంటలకు పాఠశాలకు వెళ్లిన ఆయన హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థులకు విద్యాబోధన నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు విద్యార్థులు ఉన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు

**నిర్మల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం వడ్యాల్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎస్జీఎఫ్ 69వ అండర్-14 జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. డీఈవో భోజన్న పోటీలను ప్రారంభించి జిల్లా స్థాయిలో బాల బాలికల జట్లను ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.



# ఈ- సేవ నిర్వాహకుడిపై చర్యల కోసం వినతి



**మందమర్రి, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని ఈ-సేవ కేంద్రం నిర్వాహకులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పార్టీ నాయకులు, సోషల్ మీడియా వారియర్లు సోమవారం కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రాంత ప్రజలకు పౌర సేవల నిమిత్తం ఈ-సేవ కేంద్రానికి వస్తున్న విద్యార్థులు, యువకులు, వృద్ధులను అవహేళన చేస్తూ, ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తూ, ప్రజలకు తెలియని విషయాల గురించి సలహాలు సూచనలు ఇవ్వకపోగా, వారిని బెదిరిస్తున్నారన్నారు. సమయపాలన పాటించకుండా ఈ-సేవ కేంద్రం మేనేజర్ ఉపేందర్, ఇంచార్జ్ జనార్ధన్ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అఖిల పక్ష పార్టీల నాయకులు, యువ నాయకులు ఆకారం రమేష్, బండి శంకర్, సతీష్, కత్తి రమేష్, సోత్కు ఉదయ్, సీపెల్లి సాగర్, రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్, మహేష్ పాల్గొన్నారు.



## బాసర ఆర్జీయూకేటీలో రోడ్డు భద్రతపై అవగాహన

**ముథోల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఆర్జీయూకేటి బాసరలో సర్వేజనా ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం "రోడ్డు భద్రత-పౌరుల విధి" కార్యక్రమం నిర్వహించింది. అధ్యాపకురాలు శాంతి జగదీశ్వరి రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్, ట్రిపుల్ రైడింగ్ నివారణ, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలియజేశారు.

# ప్రత్యేక అవసరాల పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ

## ఆదిలాబాద్ జల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లోని డైట్ కళాశాలలో ఐఈ ఆర్పీఎస్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌లకు ప్రశస్త యాప్, సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ టైటల్మెంట్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పైన ఓరియంటేషన్ ట్రైనింగ్ నిర్వహించారు. సోమ వారం ఈ ట్రైనింగ్‌కు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, భవిత కేంద్రం ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, శిక్షణా నిర్వాహకులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ట్రైనింగ్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ టీచర్లకు నిర్వహించే ఈ ట్రైనింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ట్రైనింగ్ ముఖ్య ఉద్దేశం ప్రత్యే క అవసరాలు గల పిల్లల విద్యా, ఆరోగ్య సౌకర్యాలు మెరుగుపరచడం జరుగుతోందన్నారు. సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లలు ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్య పై ఐఆర్పిఎస్ స్పెషలైజేటర్స్‌కు సూచనలు చేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని, తిరుపతి, డైట్ కళాశాల ప్రిన్సిపల్ కిరణ్ పాల్గొన్నారు.



## ట్రస్మా స్టేట్ మెంటర్ అవార్డు స్వీకరించిన శ్రీనివాస్ గౌడ్




**నిర్మల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రస్థాయిలో ప్రత్యేక స్టేట్ మెంటర్ అవార్డును నిర్మల్‌కు చెందిన శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు. హైదరాబాద్‌లోని పంజాగుట్ట ఆడిటోరియంలో నిర్వహించిన ట్రస్మా స్టేట్ మెంటర్స్ అవార్డ్ 2025-26ను స్థానిక వశిష్ఠ హైస్కూల్ చైర్మన్ ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు. ఈ అవార్డును రాష్ట్ర ఉన్నత విద్య మండలి వైస్ ఛైర్మన్ ఆచార్య ఇటికల పురుషోత్తం చేతుల మీదుగా గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర ట్రస్మా సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ జీవితమంతా ప్రజలకే త్యాగం

**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

సీపీఐ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ గుండా మల్లేష్ జీవితం అంతా ప్రజల కోసం త్యాగాలు చేసిన చరిత్ర అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కామ్రేడ్ మల్లేష్ మూడు సార్లు ఆసిఫాబాద్ శాసనసభ్యులుగా, ఒకసారి బెల్లంపల్లి శాసనసభ్యులుగా ప్రజలకు సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఝూన్సీ మండల కార్యదర్శి అర్ధాంగి రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మహబూబ్ ఖాన్, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి అమీనా బేగం, రాందాస్, నర్సింగరావు, సురేష్, సాగర్ పాల్గొన్నారు.




## ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష

**నిర్మల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

మద్యం తాగి వాహనాన్ని నడిపిన నర్సాపూర్ మండల కేంద్రంకు చెందిన సిహెచ్ చందుకు సోమవారం రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ నిర్మల్ న్యాయమూర్తి తీర్పు వెలువడించినట్టు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మద్యం తాగి వాహనాన్ని నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించడంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తాగి వాహనాలు నడిపితే చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## రామ్ హార్డ్ వర్క్‌కి ఫిదా



యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని(Ram Pothineni) ప్రస్తుతం "ఆంధ్ర కింగ్ తలూకా"(Andhra King Taluka) అనే విలేజ్ లవ్ స్టోరీ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తుండగా, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్స్ నటిస్తున్నారు. సినిమా పాటలు ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేయగా, ఇటీవల విడుదలైన టీజర్‌కి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇందులో రామ్ పాత్ర "సాగర్"గా పరిచయం చేసారు. సినిమాపై ప్రేమతో పాటు తన ప్రేయసిపై ఉన్న తీరని ప్రేమను చూపించారు. రామ్ పాత్రలో ఉన్న ఎనర్జీ, మాస్ యాంగిల్‌తోపాటు లవ్ సీన్స్ కూడా ఈ టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ఈ సందర్భంగా భాగ్యశ్రీ బోర్సే తన కో-స్టార్ రామ్‌పై సోషల్ మీడియా వేదికగా పొగడ్తల వర్షం కురిపించార. ఆమె తన ట్వీట్‌లో, "ప్రియమైన రామ్ గారు, సాగర్‌గా మీరు తెరపై చూపెంచబోయే మ్యాజిక్‌ను ప్రేక్షకులు చూస్తారనే ఆశతో ఎదురుచూస్తున్నా, మీ కష్టం చూసి నేను ఆశ్చర్యపోయాను. నీ అభిమానులే నీ బలం. నీకు నా అభినందనలు!" అంటూ రాసింది. ఈ వ్యాఖ్యలు ఫుల్ వైరల్ అవుతున్నాయి. ఆమె పేర్కొన్న విధంగా, రామ్‌కి ఉన్న ఫ్యాన్ బేస్ అతనికి ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుంది అనే మాట నిజమే. ఈ సినిమా పూర్తిగా గ్రామీణ నేపథ్యంలో మాస్ ఎంటర్టైనర్గా రూపొందుతోంది. ఇందులో రామ్‌కు కామెడీ, రొమాన్స్, యాక్షన్ అన్నీ సమపాళ్లలో ఉన్నట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. పాటలు, విజువల్స్ కూడా అందంగా కనిపిస్తున్నాయి. ఈ సినిమా నవంబర్ 28న థియేటర్లలో విడుదల కానుంది. ప్రమోషన్లు కూడా బాగా ప్లాన్ చేసి నడిపిస్తున్నారు. పాటలు, టీజర్‌తో మంచి హైప్ ఏర్పడింది. ప్రేక్షకులు ఇప్పటికే సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. "ఆంధ్ర కింగ్ తలూకా" రామ్ కెరీర్‌లో మరో మాస్ హిట్ అవుతుందా? భాగ్యశ్రీ బోర్సేతో జోడిగా రామ్ మ్యాజిక్ వర్కౌట్ చేస్తుందా? అన్నది నవంబర్ 28న స్క్రీన్‌పై తెలుస్తుంది. కానీ ఇప్పటికే వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే, ఈ సినిమా సూపర్ హిట్ అవ్వడం ఖాయంగా కనిపిస్తోంది!

స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'తెలుసు కదా' ట్రైలర్ విడుదలైంది. ఇద్దరు హీరోయిన్లతో సిద్ధూ లవ్ స్టోరీ, ఇంటెన్స్ ఎమోషన్స్ ఆకట్టుకుంటున్నాయి. సిద్ధూ డైలాగ్స్, వైవా హర్ష కామెడీ టైమింగ్ అలరించాయి. ఇందులో సిద్ధూ రాశీ, శ్రీనిధి ఇద్దరితో ఒకేసారి ప్రేమలో ఉంటాడు. అసలు ప్రేమంటే ఏంటీ? సిద్ధూ ఇద్దరిని ప్రేమించడానికి కారణమేంటి? చివరికి ఆ ఇద్దరిలో సిద్ధు ఎవరిని పెళ్లి చేసుకున్నాడు? అనే అంశాలు ఈ చిత్రంలో చూపించబోతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ప్రముఖ సెలబ్రెటీ స్టైలిష్ నీరజకోన ఈ సినిమాతో దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబర్ 17న థియేటర్స్ లో విడుదల కానుంది.




## ఇద్దరు హీరోయిన్లతో సిద్ధూ ఫుల్ రొమాన్స్..

యంగ్ హీరోయిన్ కృతి శెట్టి ఈ ఏడాది చివర్లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఒకే నెలలో ఆమె నటించిన మూడు సినిమాలు థియేటర్లలోకి రానుండటం విశేషం. 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న కృతి, ఇప్పుడు మూడు భిన్నమైన పాత్రలతో మళ్లీ తనను తానూ నిరూపించుకోనుంది. కోలీవుడ్ స్టార్ కార్తి హీరోగా నటించిన ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా కనిపించనున్నారు. ఈ సినిమాకు నాలన్ కుమరసామి దర్శకత్వం వహిస్తున్నారు. డిసెంబర్ 5న థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ సినిమా ఇప్పటికే తమిళ నాట మంచి హైప్‌ను క్రియేట్ చేసింది. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా ఉండే అవకాశం ఉంది. తాజాగా క్రేజ్ తెచ్చుకున్న తమిళ హీరో ప్రదీప్ రంగనాథన్ సరసన కృతి నటిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. టైటిల్ నుంచే ఈ సినిమా ప్రేమకథ అని తెలుస్తోంది. రొమాంటిక్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ చిత్రం, యువతను బాగా ఆకట్టుకునేలా తెరకెక్కుతోంది. ఇంకా విడుదల తేదీ ప్రకటించకపోయినా, డిసెంబర్‌లోనే విడుదలయ్యే అవకాశం ఉన్న మరో సినిమా జీనీ (Genie). ఈ చిత్రంలో రవి మోహన్ హీరోగా నటిస్తుండగా, మరో హీరోయిన్‌గా కల్యాణి ప్రియదర్శన్ ఉన్నారు. కృతి ఈ సినిమాలో కీలకమైన పాత్రలో కనిపించనున్నట్టు సమాచారం. ఫాంటసీ టచ్‌తో ఉండే ఈ సినిమా కూడా మంచి అంచనాల మధ్య రూపొందుతోంది. ఒకే నెలలో మూడు భిన్నమైన సినిమాలు రావడం ద్వారా, కృతి శెట్టి తన నటనను మళ్లీ నిరూపించే గొప్ప అవకాశం పొందారు. ఈ మూడు సినిమాలూ మంచి బజ్‌ను తెచ్చుకున్నాయి. కథల వైవిధ్యం, నటనలో కృతికి వచ్చే అవకాశాల దృష్ట్యా ఈ డిసెంబర్ ఆమె కెరీర్‌ను మలుపుతిప్పే అవకాశం ఉంది. ఈ డిసెంబర్ కృతి శెట్టి అభిమానులకి పండగలా మారబోతోంది. నటిగా ఆమె పరిధిని మరింత విస్తరించేందుకు ఈ సినిమాలు ఎంతగా సహకరిస్తాయో చూడాలి. మూడు సినిమాలు - మూడు కథలు - ఒకే నటి.. ప్రేక్షకుల స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి!



## డిసెంబర్‌లో కృతి శెట్టి సందడి..



## స్టన్నింగ్ ఫోజులతో మృణాల్..

యంగ్ బ్యూటీ మృణాల్ సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలు షేర్ చేసింది. స్టైలిష్ లుక్‌లో స్టన్నింగ్ ఫోజులిస్తూ నెటిజన్లను ఫిదా చేస్తోంది. ఈ పిక్స్‌పై మీరూ ఓ లుక్కేయండి. సీతారామం సినిమతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. ఇందులో మృణాల్ నటన, ఆమె అందం కుర్రకారును ఫిదా చేసింది. ఈ సినిమా తర్వాత అటు బాలీవుడ్, టాలీవుడ్ లోనూ వరుస ఆఫర్లతో ఫుల్ బిజీ అయిపోయింది. తెలుగులో హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ బ్యాక్ టూ బ్యాక్ సినిమాల్లో చేసింది. ప్రస్తుతం అడివిశేష్ సరసన డెకాయిట్ సినిమాలో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ కనిపిస్తోంది మృణాల్. తాజాగా స్టైలిష్ డ్రెస్ లో స్టన్నింగ్ ఫొటో షూట్ షేర్ చేసింది. బ్లాక్ అండ్ గోల్డెన్ డ్రెస్ లో మృణాల్ ఫోజులు వావ్ అనిపిస్తున్నాయి. ఈ పిక్స్‌పై నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు.



## విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

### సీపీ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల,అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సోమ వా రం ప్రకటించారు. ప్రతి ఏడాది అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ ఫ్లాగ్ డే సందర్భం గా దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీ సు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 'డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుంచి ఎలా దూరంగా ఉండగలరు' అనే అంశంపై మూడు (తెలు గు, ఇంగ్లీష్, ఉర్దూ) భాషల్లో నిర్వహించే ఈ పోటీలకు ఆరు నుంచి పీజీ చదివే విద్యార్థు లు పాల్గొనవచ్చునన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను ఈ నెల 28లోగా సమర్పించాలని , ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు పేరు, విద్యార్హత, ఇతర వివరాలు వెబ్ సైట్‌లో నమోదు చేసి, 500 పదాలు మించకుండా వ్యాసాన్ని పేప్ప రాసి జేపీజీ లేదా పీడీఎఫ్ ఫార్మాట్లో అప్లోడ్ చేసి సబ్మిట్ చేయాలని సూచించారు.

## నేడు నీల్వాయికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రాక

**వేమనపల్లి, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఇటీవల రాజకీయ వేధింపులు తట్టుకో లేక,అట్రాసిటీ కేసు నమోదు అవ్వడంతో మన స్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న వేమనపల్లి బిజెపి మండల అధ్యక్షుడు ఏటా మధుకర్ కుటుంబాన్ని పరామర్శించేం దుకు నీల్వాయి కి మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు వస్తున్నారని మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటే శ్వర్ గౌడ్ తెలిపారు కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడ నున్నారు అనంతరం ఆయన నేరుగా రామగుండం పోలీస్ కమిషనర్ గారిని కలిసి కేసు విషయం పై మాట్లా డతారని బిజెపి నాయకులు అధిక సంఖ్యలో హాజరవ్వా లని ఆయన తెలిపారు.

## అందుబాటులో ఉండి ఐక్యత కోసం కృషి చేస్తా

**నిర్మల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సంఘం ఐక్యత కోసం కృషి చేస్తానని నూతన అధ్య క్షులు ఆమెడ శ్రీధర్ అన్నారు. ఆర్యవైశ్య కుటుంబ స భ్యులు తనను అధ్యక్షునిగా ఎన్నుకోవడం అభినందనీ యమని తనపై బాధ్యత పెరిగిందని ఎవరికి ఏ అవస రం వచ్చినా అన్ని విధాల ఆదుకుంటానని తెలిపారు.



# దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హోమియోపతి వైద్యం ఉత్తమం





### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హెూమియోపతి వైద్యం మెరుగైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెూమియోపతి వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డా. అనిత, వైద్య శిబిరం ఇంచార్జ్ డా. స్పందనలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వైద్య విధానం ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రణలో హెూమియోపతి మెరుగైన వైద్య విధానం అని తెలిపారు. ఆయుర్వేదం, యునాని, అల్లోపతి లాంటి అనేక ప్రత్యామ్నాయ వైద్య విధానాల ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చని, మధుమేహం, రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హెూమియోపతి మెరుగైన ఫలితాలను ఇస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా జాతీయ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. హెూమియోపతి వైద్యం తక్కువ ఖర్చుతో కూడుకుందని, మందుల వినియోగం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. మీడియా ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించి శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి హామీని మరో మూడేళ్లలో నెరవేరుస్తాం

**కాసిపేట, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**



ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లే అవుతుంది. ఇంకా మూడేళ్ల సమయం ఉందని, ఇచ్చిన ప్రతి హామీలు నెరవేరుస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కొండాపూర్ యాపలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను గెలుచుకుంటుందన్నారు. ఏ ఊరుకి వెళ్లినా ఇందిరమ్మ ఇల్లు ఉన్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతామని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై చేసే ఆరోపణలు, విమర్శలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, ఎస్సీ అధ్యక్షులు గోలేటి స్వామి, దుర్గం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## దళితులపై దాడులు చేస్తే శిక్ష వేయాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగరి ఆదేశాల మేరక జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్లజెండాలతో నిరసన తెలిపారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి గుండ తామస్ ,మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రావు మాట్లాడుతూ దేశంలో దళితులపై దాడులు,హత్యలు, హత్యాచారా లు, దౌర్జ న్యాలు, కుల దూషణలు, భూకబ్జా లు పెరిగిపోతున్నా యని వీటిని అరికట్టడంలో పాలకులు పూర్తిగా విఫల మవుతున్నారన్నారని ఆరోపించారు. ఇటీవలే సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపైనే దాడి చేయడం భారత దేశ సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుందన్నారు. దళితులపై దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను పునరుద్ధరించి కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు శీను మాదిగ, జిల్లా నాయకులు పిట్టల సత్యనారాయణ, సుదర్శన్, ప్రభాకర్, వెంకటేశం, శ్రీశైలం, మహేష్, విహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు శంకర్, నందిపేట రామయ్య నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లాలతో కలసి ఎంపీడీ వోలు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ప్రధానమంత్రి జన్‌మన్ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణ పనులను వేగవతం చేయా లని, లబ్ధిదారులతో మాట్లాడి పనులు ప్రారంభించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులకు మంజూరైన బేసిమెంట్ లెవల్ వరకు పూర్తి చేసిన వారి ఖాతా ల్లో విడతల వారీగా నగదు జమ చేసేందుకు చర్య లు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తుందని లబ్ధిదారులు అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవా లన్నారు. స్లాబ్ స్థాయి వరకు పూర్తయిన ఇళ్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రధాన మంత్రి జన్ మన్ పథకం కింద 2,167 మంది లబ్ధిదారులను గుర్తిం చడం జరిగిందన్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సి పాలిటీలో ఇళ్ల పను లను మరింత వేగవంతం చేయాలని తెలిపారు. కా ర్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగో పాల్, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి...**


జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగ వంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీర్లు, రోడ్డు భవనాలు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజ నీరింగ్ అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సోమ వా రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో చేపట్టిన రహదారులు, కల్వర్టులు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని డిసెంబరు నెలా ఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రభుత్వ కార్యాలయా లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. రహదారులు, కల్వర్టుల మరమ్మతులకు నివేదిక అందించాలని జిల్లా అభివృద్ధి పనులలో స్థలసమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ల సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ ఉపాధిహామీ పథకం పనుల జాతరలో మంజూరైన వంట శాల, బాలికల మూత్రశాలల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వాల ని తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా సంక్షేమాధికారి భాస్కర్, జడ్పీ సీఈవో లక్ష్మీనా రాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అదికారి రమా దేవి, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నిర్మల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సోమవారం గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. 8న అనారోగ్యంతో బాధ పడుతున్న ఓవ్యక్తిని గుర్తించిన పోలీసులు ఏరియా ఆసుపత్రిలో వైద్యం కోసం చేర్పించగా ఆరోగ్యం క్షీణించి మృతి చెంద డం జరిగిందని చేతిపై గీతాలు పాయింట్ ఉందన్నారు.





# మత్తుతో జీవితాలు చిత్తు

**పోలీస్ శాఖకు సవాల్‌గా మారిన గంజాయి అక్రమ రవాణా, సాగు, విక్రయం**

నిర్మల్ జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల వాడకం అతివేగంగా విస్తరిస్తోంది. గంజాయి సరఫరా, కల్తీకల్లు, మత్తు పదార్థాలు రహస్య ప్రదేశాల్లో విక్రయిస్తూ వ్యసన పరులకు అడ్డాగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. గంజాయికి బానిసలుగా మారి మానసికంగా కుంగిపోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. కొంత కాలం నుంచి జిల్లా అంతటా విచ్చలవిడిగా గంజాయి విక్రయాలతో పాటు ఆ గంజాయికి బానిసలుగా మారుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా యువకులు గంజాయికి బానిసలుగా మారి వ్యసనపరులుగా మారుతున్నారు. పోలీసులు గాంజా గస్తీ పేరిట విస్తృత తనిఖీలతో పాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ దీనిని నివారించడం మాత్రం పూర్తిస్థాయిలో సాధ్యం కావడం లేదు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నడుస్తున్న డీ అడిక్షన్ సెంటర్‌కు చికిత్స భారీగా వస్తుండడం ఇక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

- నిర్మల్ జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి సాగు, వాడకం..
- సిగరెట్ల రూపంలో విక్రయాలు
- భవిష్యత్‌ను అంధకారం చేసుకుంటున్న యువత..
- బస్తీల్లో చెలరేగిపోతున్న గంజాయి మూకలు..
- రోడ్లపై వెళ్లే వారిపై దాడులకు పాల్పడుతున్న వైనం
- పోసులు నియంత్రించినా ఆగని గంజాయి సరఫరా
- జిల్లా ఆసుపత్రిలో డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు
- తల్లిదండ్రుల సహకారం అవసరమంటున్న వైద్యులు..

**ఆదిలాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల మత్తు పదార్థాల వాడకం అతివేగంగా విస్తరిస్తోంది. గంజాయి సరఫరాతో పాటు కల్తీ కల్లు, మత్తు పదార్థాలు రహస్య ప్రదేశాల్లో విక్రయిస్తూ వ్యసనపరులకు నిర్మల్‌ను అడ్డాగా మార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఉడ్తా పంజాబ్ మాదిరి గానే... నిర్మల్ జిల్లాను ఉడ్తా నిర్మల్‌గా మారే ప్రమాదం కనిపిస్తున్నది. ఎస్పీ జానకి షర్మిల నిరంతరం ఎన్నిరకాల కృషిచేసినా దొడ్డిదారిన ఈ దందా పెరుగుతూనే ఉన్నది. గంజాయికు బానిసలుగా మారి మానసికంగా కుంగిపోతున్న వారి సంఖ్య రోజురోజుకు విరిగిపోతుండడం ఆందోళన కలిగి స్తుంది. కొంత కాలం నుంచి జిల్లా అంతటా విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలతో బాటు ఆ గంజాయికి బానిసలుగా మారుతున్న వారి సంఖ్య విస్తరిస్తోంది. ముఖ్యంగా యువకులు గంజాయికి బానిసలుగా మారి వ్యసనపరులుగా మారుతు న్నారు. పోలీసులు గాంజా గస్తీ పేరిట విస్తృత తనిఖీలతో పాటు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ దీనిని నివారించడం మాత్రం పూర్తిస్థాయిలో సాధ్యం కావడం లేదు. గంజాయికి తోడుగా కల్తీ కల్లు అమ్మకాలు కూడా విచ్చలవిడిగా సాగుతుండడంతో వీటికి బానిసలుగా మారుతున్న పిల్లల తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. గంజాయి, కల్తీ కల్లుకు బానిసలుగా మారిన యువకులు మానసిక రోగులుగా మారి వారి కుటుంబాల్లో చిచ్చు పెడుతున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నడుస్తున్న డీఅడిక్షన్ సెంటర్ కు గత ఏడాది కాలం నుండి గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు అలవాటు పడినవారు పెద్ద సంఖ్యలో కౌన్సిలింగ్‌తో పాటు వైద్య చికిత్సల కోసం వస్తుండడం ఇక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

**పెరుగుతున్న మత్తు బాధితులు....**

జిల్లా కేంద్రంలోని డీ అడిక్షన్ సెంటర్ కు ప్రతినెల దాదాపు వందకు పైగా కల్తీ కల్లు, గంజాయికి బానిసలైన వారు కౌన్సిలింగ్‌తో పాటు చికిత్సల కోసం వస్తున్నారు. అలాగే గత ఏడాది కాలం నుండి ఇప్పటివరకు దాదాపు 160 మందికి పైగా ఇన్ పేషెంట్లుగా ఇక్కడ చికిత్సలు పొందడం చూస్తే నిర్మల్ జిల్లాలో మత్తు ప్రభావం ఆందోళన కలిగిస్తున్నది.

**అందుబాటులో సౌకర్యాలు...**

కాగా స్థానిక జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డిఅడిక్షన్ సెంటర్‌లో ఇన్‌పేషెంట్ల కోసం ప్రత్యేకంగా 6 బెడ్లను సమకూర్చారు. అలాగే వారికి అవసరమైన మందులను కూడా అందుబాటులో ఉంచారు. దీనికి తోడుగా ఓ కౌన్సిలర్ తో పాటు స్టాఫ్ నర్స్ కూడా డి అడిక్షన్ సెంటర్ లో వైద్య సేవలందిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇక్కడ ట్రైనీ కౌన్సిలర్‌ను అలాగే ట్రైనీ స్టాఫ్ నర్స్ ను నియమించాలన్న డిమాండ్ వస్తోంది. ఇక్కడ ట్రైనీ స్టాఫ్ నర్స్, ట్రైనీ కౌన్సిలర్ లేకపోవడంతో ప్రస్తుతం డిప్యుటేషన్‌పై పని చేస్తున్న సిబ్బంది కొంతమేర ఇబ్బందులకు గురవుతున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా గంజాయి, కల్లుకు బానిసలైన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం అలాగే వారు ఆ వ్యసనాలకు దూరమయ్యేట్లు వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో ఇక్కడి వైద్యాధికారికే కాకుండా సిబ్బందికి సైతం కత్తి మీద సాములామారు తోందంటున్నారు సిబ్బంది.


## సద్వినియోగం చేసుకోవాలి....

జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన అడిక్షన్ సెంటర్ ను మత్తు బాధితులంతా సద్వినియోగం చేసుకోవాలి. గత కొద్ది రోజుల నుండి అడిక్షన్ కేసులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా గంజాయి, కల్తీకల్లుకు బానిసలవుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. యువకులు ఎక్కువగా బానిసలు అవుతున్నాడం ఆందోళన కలిగిస్తోంది. నిర్మల్‌లోని డి అడిక్షన్ సెంటర్‌లో కౌన్సిలింగ్‌తో పాటు వైద్య చికిత్సలు అందిస్తున్నాం. వ్యసనాలకు బానిసలైన వారిని వారి మిత్రులు లేదా తల్లిదండ్రులు గుర్తించి డి అడిక్షన్ సెంటర్‌కు తీసుకురావాలి. అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా సమాచారం అందించవచ్చు. గంజాయికి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలైన వారిని తల్లిదండ్రులు, మిత్రులు ఎప్పటికప్పుడు గమనించాలని, వారిలో ప్రవర్తన ఎక్కువ కాకముందే జిల్లా కేంద్రంలోని డిఅడిక్షన్ సెంటర్‌ను సంప్రదించాలి.

**-అరుణ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సైకియాట్రీ**

# సరిహద్దులో మళ్లీ పెద్దపులి కదలికలు

**■ మహారాష్ట్ర నుంచి జిల్లాలోకి ప్రవేశం ■ ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు**



**ఆసిఫాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
వారం రోజుల క్రితం తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దు ప్రాణహిత నది పరివాహక ప్రాంతంలో పులి కదిలికలు ఉన్నాయని అటవీ అధికారులు గుర్తించారు. ఏ క్షణానైనా జిల్లాలోకి ప్రవేశించే అవకాశం ఉందని అటవీ అధికారులు ముందుగానే గుర్తించి అటవీ ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. అధికారులు అనుకున్నట్లుగానే పులి కదిలికలు కాగజ్ నగర్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతం మీదుగా దహెగాం మండలం వైపు వెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయమై ఎఫ్ఆర్వో అనిల్‌కుమార్‌ను సంప్రదించగా మహారాష్ట్ర సరిహద్దు ప్రాణహిత తీర ప్రాంతంలో నుంచి పులి జిల్లాలోకి ప్రవేశించిందని పెంచికలపేట రేంజ్ పరిధి అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాణహి పరివాహక ప్రాంతంలో సంచరిస్తున్న పులితో పాటు పులిపిల్ల కూడా ఉందని అధికారులు వారం రోజుల క్రితమే గుర్తించారు. అయితే ఇప్పుడు జిల్లాలోకి ప్రవేశించిన పులి అదేనా అని అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా పులి కలయిక సమయంలో క్రూరంగా ప్రవర్తిస్తూ మనుషులపై దాడి చేస్తుంది. కానీ పిల్ల పులి అంతకంటే ప్రమాదకరంగా ఉంటుందని నిపుణులు తెలుపుతున్నారు. ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



అధికారులు సూచిసున్నారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...**

పెద్దపులి సంచరిస్తున్నందున దహెగాం మండల ప్రజలు అప్రమత్తంగా ఉడాలని అటవీ శాఖ సిబ్బంది అన్నారు. సోమవారం దహెగాం మండలం పెసరికుంట, పోలంపల్లి, మురళీగూడ గ్రామాల్లో పులి అడుగులను గుర్తించినట్లు తెలిపారు. బీబ్రా, జెండాగూడ, దుబ్బగూడ, పోంపల్లి, మురళీగూడ గ్రామాల్లో పులి సంచారం ఉన్నందున ప్రజలు గుంపులుగా వ్యవసాయ పనులకు వెళ్లాలని సూచించారు.

# యువకుడిని సన్మానించిన డీఎస్పీ

**ఆదిలాబాద్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**



ప్రాణాలకు తెగించి దొంగలను పట్టించడంలో సహాయపడిన వికాస్ అనే వ్యక్తిని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి సన్మానించారు. ఆదిలాబాద్ పట్టణంలో ఓ వ్యాపారి వద్ద గుమస్తాగా పనిచేస్తున్న వికాస్ ఈ నెల 7న సాయంత్రం ఇచ్చోడ నుండి ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి రూ.4,15,000 బైక్ పై తీసుకు వస్తున్న క్రమంలో ముగ్గురు దారి దోపిడీ దొంగలు దేవాపూర్ చెక్ పోస్ట్ వద్ద అతనిపై దాడి చేసి డబ్బులను తీసుకొని బైక్ పై పారిపోయే క్రమంలో.. ఈ యువకుడు తేరుకొని నిందితులు బైక్ ను వెంబడించి వారి ఫోటోలు తీసాడు. వీటి ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురు నిందితులైన జాదవ్ అంకుష్ ముందే సచ్చిదానంద్, కేంద్ర శంకర్ లను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు.కాగా నిందితులు పారిపోయే క్రమంలో వారిని ఎలాగైనా పట్టుకోవాలనే ఆలోచనతో ఈ యువకుడు వారిని వెంబడించి వారు వాహనం విడిచిపెట్టి పారిపో యేలా చేశారన్నారు. బాధితుడు తన ప్రాణాలకు తెగించి నిందితుల ఫోటోలు కనబడేలా ఆధారాలు సేకరించి పోలీ సుల కు అందజేయడంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.





# దొంగచింతలో కొమురం భీం, సూరు వర్ధంతి వేడుకలు

**ఉట్నూర్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
జల్.. జంగల్.. జమీన్ నినాదంతో ఉద్యమాలు చేసిన కొమురం భీం, సూరు పోరాటాలు ఆదర్శనీయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండలంలోని దొంగచింత గ్రామంలో కొమురం భీం, సూరు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని భీం, సూరు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భీం, సూరుల అడుగుజాడల్లో నేటి యువత నడవాలని సూచించారు. ఎమ్మెల్యే నివాసంలో దండారి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి





## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల మండలం మందమర్రి గ్రామానికి చెందిన అమృత తనకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు. నార్నూర్ మండలం భీంపూర్ గ్రామానికి చెందిన తిరుపతి తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నార్నూర్ మండలం ఉమ్రి గ్రామానికి చెందిన సునీల్ తనకు ఎంబిబిఎస్ చదువుల కొరకు ఫీజు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండల కేంద్రానికి చెందిన సవర్ణ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జి సమర్పించారు. గాదిగూడ మండలం రాయిగూడ గ్రామానికి చెందిన ఆత్రం సునీబాయి తనకి సోలార్ యూనిట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఈ నెల 17వ తేదీ నుండి గుడి రేవులో గల ఆదివాసుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ పద్మల్ పూరి కాకో ఏత్మా సార్ ఆలయం ప్రాంగణంలో జరగనున్న గుస్సాడీ, దండారి, దర్బార్ ఉత్సవాలు సంబంధించిన గోడ ప్రతులు, ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# కాంగ్రెస్ పథకాలను కాపీ కొడుతున్న బీజేపీ

## ఏఐసీసీ పరిశీలకుడు అజయ్ సింగ్



**నిర్మల్, అక్టోబర్ 13 (ప్రభాత సమాచారం)**
కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హామీ పథకాలను బీజేపీ కాపీ కొడుతోం దని ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హొటల్ లో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుతో కలిసి సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా బలోపేతం చేసేందుకు "సంఘటన్ సుజన్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు (డీసీసీ) ఎంపిక చేయ నున్నారని దీని కోసం ఏఐసీసీ పరిశీలకులను నియమించిందని తెలిపారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజలను విభజించి పాలిస్తుందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు మూడేళ్ల గడువు ఉందని, కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ స్థాయిలో ఇంటింటికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖ శ్యాం నాయక్, సారంగాపూర్ నిర్మల్ భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అబ్దుల్ హాది, సోమా భీమ్ రెడ్డి, ఆనంద్ రావు పటేల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ, ఆత్మ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుర్గాభవాని, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరు కృష్ణవేణి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సమరసింహారెడ్డి, వివిధ మండల పార్టీ అధ్యక్షుడు విజేందర్ వివిధ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్, కుంట వేణుగో పాల్, నక్కల మధుకర్ రెడ్డి, తక్కల విద్యాసాగర్ రెడ్డి, గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, బొల్లోజు నరసయ్య, పట్టణ అధ్యక్షుడు శివకృష్ణ, వివిధ ఆలయాల చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌లో బంగారం ధర రికార్డు..

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ పట్టణ వెండి, బంగారు వర్తక సంఘం ధరలు ప్రకటించింది. 24 కారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రికార్డు స్థాయిలో రూ.1,30,500గా నమోదైంది. అదేవిధంగా వెండి 10 గ్రాములకు రూ.1,850గా ఉంది. ఈ కొత్త ధరలు నేటి మధ్యాహ్నం 12 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. బంగారం ధరల్లో పెరుగుదల కొనుగోలుదారులను ఆందోళనకు గురి చేస్తోంది.

